# కృత్రిమ కుసుమాలు

శ్రీ దామా గోవిందరావు

కుమ్మరి, సారె గిరగిరా త్రిప్పుతూ అనుకొన్నాడు "యీ మూడు కుండలకు నాలుగణాలు వొస్తాయి" అనీ.

చక్క మూడిట్నీ బజారు తీసుకెళ్ళేడు.

ఓ పేదరాసి పెద్దమ్మ కుండల బేరాని కొచ్చి ."కుమ్మరి కుమ్మరీ యీ మూడుకుండలూ ఎంత కిస్తావు" అంది.

"తల్లీ నాలుగణాలు" అన్నాడు కుమ్మరి.

"ఓరి నీ తెలివి తేగల, తినా ఏకుండ అణా యేకుండ బేడ అంది."

"యేమో తల్లీ వగాడూ మూడే వెలమాత్రం పావలా" అన్నాడు.

"ఎంత ఘాద స్తంరా వెఱ్ఱి కుమ్మరీ" అంటూ తిత్తిలో వున్న నాలుగణాలు వాడి యెదాన కొట్టింది.

కుమ్మరి మూడుకుండల్ని ఒకసారి పరికిస్తూ "మూడు మూడే" అంటూ కన్నీరు కార్చాడు.

పేదరాసి పెద్దమ్మ ఒక కుండలో పాలూ ఒక కుండలో పెరుగూ పోసి వుట్టిమీద పెట్టింది. మూడో కుండలో నీళ్ళుపోసి క్రింద బెట్టి వాడుకొంటూ వుంది.

వుట్టిమీద కుండలు గాలిలో వుయ్యాల వూగుతూ వున్నాయి. వాటిలోనికి పిల్లీ తొంగిచూసింది. బల్లీ తొంగి చూసింది.

"అన్నా ! నన్ను చూడవేం" అనుకొంది కిందవున్నా నీళ్ళ కుండ.

ఛా, ఛా. పిచ్చికుండ. అది పాలకుండ. నీది నీళ్ళకుండ. జాతి ఒకటయితే నేం, సుకృతమనే సుడి లేకపోయిన తరువాత" అందా పిల్లి. ఇంతలో పేదరాసి పెద్దమ్మ చీపురు పుచ్చుకొని గదిలోకి ప్రవేశించింది. పిల్లి చెంగు చెంగున మూడంగల్లో దాటింది.

"మా మంచి వైరాగ్యం తీరని సుకృతం" అంటూ కిల కిలా నవ్వింది బల్లి.

---

వాళ్ళిద్దరికీ ఆ కురాయి చెట్టే కట్టని ఇల్లూ, పెట్టనిగోడా, కనికరించే వ్యక్తి, ఆశ్రయమిచ్చిన దాత, అభయ మిచ్చిన స్వామి, దీవించిన గురువు, పాలించిన ప్రభువూ ఐపోయింది. పట్నంలోవున్నా ప్రతిమానవుడూ వాళ్ళిద్దరినీచూసిఅసహ్యించుకొంటూ పోయినా, వాళ్లు వారి ఏవగింపంతట్నీ తమ నొసట కారే స్వేదబిందువను కొంటూ తుడిచివేసుకొనేవారు.

మాటన్నావే నాయమ్మా నిన్ను బజారికి పంపించిన యీకాయం కట్టెలతో కాల్చనా వొద్దు వొద్దు తల్లీ! తల్లి దండ్రీ చచ్చిపోయినకాడినుంచీ వెంకడు యెళ్ళిపోయినకాడనుంచీ నిన్ను కడుపులో పెట్టుకొన్నాను. నువ్వు కష్టపడుతూవుంటే నా కడు పాగదే తల్లీ. రామ్మా రా తిండిలేక పోతే ఇద్దరమూ ఒకారినొకరుచూసు కొంటూ చచ్చిపోదాం" అన్నాడు కన్నడు. "అన్నయ్యా నువ్వూర్కో. బతకలేక చచ్చినోడు తెలివితక్కువోడు. తెలివి జ్ఞానమూ శక్తీ వుండి ఈ లోకంలో బతకేలేమూ. ఈపట్న మంతా డబ్బుగల్లా మహారాజులికేనని నొష్టని రాసివుందా? నే నెళ్ళివొస్తా నన్నయ్యా. నీ తోడు నా శీలానికేమాత్రం భంగంరానీనని తెలుసుకో" అంటూ బయల్దేరింది చెంగి. కన్నడు ఇహమాట్లాడలేకపోయాడు. దృష్టికి దూరమై పోతూవున్న చెల్లెలి వంకజూస్తూ కంట తడిపెట్టాడు.

ట్రాములు తప్పించుకొంటూ బస్సులుచూసి నడుచుకొంటూ కార్లకు తొలుగుతూ రిక్షాలకు ప్రక్కగాపోతూ నడిచిపోతూవుంది చెంగి చీనాబజారు రోడ్డువెంట.

"పూలండీ పూలు" అంటూ ఒక్కసారి గొంతెత్తి అరిచింది. ఒక్కసారి సప్త స్వరాలూ పుట్టి కిన్నరసాని గొంతుకలా అందరికర్ణాలలో జొరబడిందిధ్వని. దానితో అందరిచూపులు ఒక్కసారి చెంగివేపుకు విసిరారు. చెంగి తన అరుపుకు తానే సిగ్గుపడి ముసిముసినవ్వులు నవ్వుకుంది.

"పూలండీ పూలు" అంది.

తన్ను సమీపించినవాళ్లుగాని, పూలవంక చూసినవాళ్లుగాని దగ్గరి

కొచ్చి "చెంగీ యీ పూవెంత" అని అడిగినవాళ్లు కాని ఎవ్వరూ కన్పించలా. అట్లానే పూలు ఒళ్ళో పెట్టుకొని కూర్చుంది, "పూలండీ పూలు" అంటూ.

ఎదురుగుండా షాపులలో కనబడే రకరకాల చీరలూ, రంగురంగుల రవికలూ కళ్లు జిగులుగొలిపే బంగారు వెండి నగలూ, నోరువ్విళ్ళూరించే వివిధమైన మిఠాయిదినుసులూ, కేఫ్‌లోనుంచి మూతులు తుడుచుకొంటూ వచ్చే గొప్పగొప్ప మనుష్యులూ, కార్లలో కూర్చుని విలాసంగా చూసుకొంటూపోయే మానవ జంటలూ, చిత్ర చిత్రాలన్నీ చూస్తూ చేతులు గడ్డంపట్టుకొని కూర్చున్నా చెంగికి అప్రయత్నంగా కన్నీటిచుక్క ఒహాటి లేతబుగ్గలమీద కొరిగింది.

"అన్నా, నా జన్మ కాలిపోనూ. ఈ తనువులు ఎవ్వరికోసం పుట్టినట్లు. ఎవరి కానందం ఇచ్చినట్లు? ఎందుకీ తనువీలోకంలో వృద్ధి పొందడం? ఎందుకు పుట్టించాలీ ఆ పాడుబ్రహ్మ మమ్మిమ్మాలోకంలో. బ్రతికేం ఫలం. చచ్చేం ఫలం. ఎవరిని ఉద్ధరించినట్లు ఎవరిని కూల్చినట్లు? మాపాపం మేం అనుభవించడానికి తప్ప. చిత్రం. ఎంత వింత. ఏమి వస్తువులు. ఏమి కాంతి. వాళ్ళందరూ అనుభవించదగినవారు. మేమో చూసి కన్నీరుకార్చుటకు! భూలోక ఆమెకళ్ళకు సూటిగా మనసుకు పొందిగ్గా, ఆమె ఏపువ్వు చేయదల్చుకొంటే ఆపువ్వుగా మారిపోయేవి. తుమ్మెదలూ ఈగలూ పట్టు చిలకలూ ఆపూల సౌరభం చూసి ఝుంకారంచేస్తూ ఆమె చుట్టూ మూగేవి. చెంగిచేసిన పూలన్నిటినీ అక్కడే వొదిలిపెట్టి పారిపోయేది భయపడి.

పిండారబోసినట్లు పండు వెన్నెల.

రాత్రి ఏడవుతుంది. చెట్టునీడ గోడ కానుకుని సోగుతూవుంది. చెంగి మ్రాను కానుకుని రకరకాల పువ్వులూ అల్లుతూవుంది.

"విరజాజీ పూవూలూ వరహావ
తారుడివీ
సన్నజాజీ పూవూలే సర్వేశ్వ
రుడివీ"

అంటూ సన్నని పదం పాడుకొంటూ తల విలాసంగా త్రిప్పుకొంటూ వుంది. దూరంలో ఎవరో తనవేపుకు నడుచుకొంటూ వస్తూన్నట్లు గమనించింది. మనిషిని ఆనవాలుపట్టి త్వర త్వరగాలేచి "అన్నయ్యా అమ్మేవా పూలు" అంటూ యెదురుగా నడిచింది. "లేదమ్మా తల్లీ ఎవరే కొంటారు మన పువ్వులూ కాసే కిన్ని పువ్వులు పోసెళుతూంటేనూ" అంటూ పూవులన్నీ చెట్టుక్రింద పెట్టి జేరగిలబడ్డాడా గోడకు.

చెంగి దుమ్ములోవున్నా పువ్వులన్నిట్నీ పైకితీసి వాటివంక తదేక దృష్టితో చూస్తూ రొండు కళ్ళవెంటా నీళ్లు తెచ్చుకుని "అన్నా ఆ పూలకీ యీ పూలకీ భేదమేం" అంటూ తాను చేసిన పువ్వులన్నిట్నీ తల్చుకొని వలవలా యేడ్చింది. కన్నడు దిగులు పడిపోయాడు. "ఎందుకే చెంగమ్మా యేడుస్తావు. నాకష్టమే పాటించేదాత వుంటే నీకొంగే బంగారమైపోదా. ఈచెట్టే చిన్న కోటైపోదా పైనున్నా పువ్వులే దీపాలైపోవా. యెందుకింత. వెంకడే వెర్రి లేకుండా బాగుంటే నువ్వలాగుందువా ఊరుకోమ్మా ఊరుకో దుఃఖం దిగమ్రింగుకో. బ్రతుకే పాపిష్టిది." అంటూ సముదాయించేడు చెల్లెల్ని

వెంకడు చెంగమ్మ భర్త. చెంగిని కట్టుకున్నా రెండో సంవత్సరమే ఇంకో పిల్లతో లేచిపోయేడు రంగూను. వెంకణ్ణి తల్చుకోగానే కన్నడి మనసు చివుక్కుమనేది. చెల్లెల్ని చూసి మరీ కుమిలి కుమిలి యేడ్చేవాడు. కాని తన తోబుట్టువుకే నుయ్యో గొయ్యో శరణ్యం కానీక ఆమె నింతవరకూ కడుపులో పెట్టుకున్నాడా కష్టజీవి.

మరుచటిదినం.

అన్నా నువ్వు ఇంటివద్ద కూడు వొండు. నేనెళుతాలే. బజారికి అంది చెంగి తాను చేసిన పూవులన్నిటినీ అందుకొంటూ. కన్నడు నిర్ఘాంత పోయాడు.

చెంగిచేసే పూల సౌరభ్యాన్ని తిలకిస్తూ చెట్టుపైన తురాయిపువ్వా కళ్లెఱ్ఱజేసి ఉరిమురిమి చూసేది. గులాబీ పువ్వులూ గోజ్జంక పువ్వులూ రకరకాల పువ్వులూ, ఆమె సృష్టించేది. ఆమె సృష్టిలో లీనమైపోయిన ఓ చిట్టిమొగ్గ. ఆ మొగ్గకు వన్నె పెట్టినదామె సౌశీల్యం. ఆమె సౌశీల్యాని కంటిపెట్టినదామె చక్కదనం. ఆమె చక్కదనాన్ని పరిపూర్ణత చెందించిందామె పరిపక్వమైన యౌవ్వన సౌరభం తుదకన్నిటినీ తుడిచివేసిందామెపాలిట దరిద్ర దేవత.

వాళ్ళిద్దరూ ఆ దరిద్రాదేవి మువ్వంపు బిడ్డలు.

ఓ దరిద్ర నారాయణులూ, మీ తండ్రి ఎవరు. మీ తల్లి ఏ పుణ్యాత్మ

రాలు. యీ మహాపట్నంలో మీకు శరణ్యమేం? అనిఅడిగేమానవుడటును.

ఆ తురాయిచెట్టే, వాళ్ళిద్దరినీ కన్నతల్లి. ఆ లైట్‌హౌస్ గోపురమే వాళ్ళిద్దరినీ కన్నతండ్రి. ఆ వచ్చీ పోయే విద్యుత్ శక్తి చలన శకటాలే వాళ్ళను సత్కరించే ఇరుగు పొరుగూ జనం. వారికాయకష్టమే యీ లోకంలోవారికిశరణ్యం, జీవనాధారమూను.

వాళ్ళిద్దరూ ఆ హైకోర్టు గోడ పక్క చెట్టుక్రిందనే, లభించింది వుడక వేసుకొంటూ పొట్టకింత పెట్టుకొంటూ ఆ చల్లనితల్లి మందార వీవనలక్రింద ఒళ్ళుమరిచి నిద్రపోతారు. ఇంతలో ఒక పెద్దమ్మ పూల విమానంమీద "నిద్రపోయారా నా ముద్దు బిడ్డలూ" అంటూ ఇద్దర్నీ తన ఒడిలోనికి తీసుకొని, ముద్దులాడుతూ, ఓలలాడుతూ, జోలపాడుతూ, తన కౌగిట్లో పెట్టుకొని వుక్కిరిబిక్కిరి చేసివేస్తుంది.

దరిద్రాదేవీ, నీకెంత పక్షపాతం? నీ చల్లని చేతులు రెండూ ఆ చీనా బజారువైపు త్రిప్పిన ఎంతబాగుండిపోను!

తమ రేకలు ఒక్కొక్కటే విరియబోసుకొంటూ లోపలి నగ్నతను సూర్యునికర్పించే ప్రతిపూవునూ చూస్తూవుంటే, చెంగి ఆనందం తెమల్చుకోలేక పోయేది.

భగవంతుడుకూడా ఆమె నగ్నతను లోకానికి చూపించడానికే గావును ఆమెకా చిన్ని చాలీచాలని మసిపాత ప్రసాదించడం.

ఆమె నిత్యం ఆ హైకోర్టు ఆవరణలో వున్నా పూల మొక్కలవైపు తిరుగుతూ. పూవుపూవూ ఇచ్చే ఆతిధ్యాన్ని స్వీకరిస్తూ తిరిగే తుమ్మెదల్ని, "ఊఁ ఏదీ మీ మధురపానం చేయనీండి" అంటూ గోలపెడుతూ పూవుపూవుమీదా వ్రాలే తేనెటీగల్నీ చూస్తూ, తన మనసు కోరినపుడో చెట్టుక్రింద కూర్చుని ఆమె చూచిన రకరకాల పూవులన్నిటినీ ప్రతిసృష్టి సృష్టించేది చిన్ని ఉల్లిపొర కాగితాలతో. అవీ ఆమె చేయి మెలాత్రిప్పితే అలా తిరుగుతూ నరకం. నా జన్మలో అనుభవించగలనా అంతోటి సౌఖ్యం? లేదు. ఆశ లేదు. ఇంతకన్నా ఒక చీమ జన్మ మంచిదే. చీమనైతే చీరచీరకూ నగనగకూ రకరకానికీ విహరిస్తునే ఈజన్మ ఫలంలేదు ఇది బీదలకు భూలోక నరకం. భాగ్యవంతులకు అరచేతిని స్వర్గం. వీరు మానవులు. నా దో మానవ జన్మ. వారి పూర్వ సుకృతం అనుభవించక తీరదు. వారినడిగితే వారి కేంపట్టె? వారెవరు? నేనెవరు? ఏం నాదీ మానవజన్మే. మానవ జన్మమెత్తి యీ చాలీచాలని వస్త్రాలతో మ్రగ్గిపోతూ వుంటే చూచి అసహ్యించుకొంటూ పో యీ వారే గాని, "చెంగ ఏం నీవు చెంగు మాసింది ఇదిగోఅంటూ ఓ పాతగుడ్డ ఇచ్చిన ధర్మాత్ముడు?" నాదీ మానవజన్మ! లోకానికి నా తనువు చప్పనిది. నా ముఖం మర్యాద లేనిది. నేనీ లోకంలో ఒక పురుగును. నా నగ్నత లోకానికి నవ్వు. అందరిదీ తెరలో ఏముందో అనే భ్రాంతి. నాదంతా బహిరంగం. అయ్యో, ఈ బహిరంగపు బ్రతుకు బ్రతకపోతేనేం. చచ్చిపోతే నయం. ఇంకో జన్మలోనైనా, ఎవరికీ కనికరం? నేనెవరు? వారెవరు? అనుకొంటూ తన్నుతా తెలుసుకొని చెంగుతో కళ్ళు తుడుచుకొని "పూలండీ పూలు" అంది.

అప్పుడే పూలబజారు నుండి వస్తూవున్న ఒక మొదల్యారుగారు ఆయన భార్య చెంగి కంట బడ్డారు. ఆవిడ చేతిలో అప్పుడే పూల బజారులో కొన్న కొన్ని గులాబీపూలు పట్టుకొంది వాళ్ళిద్దరూ చెంగిదగ్గరికొచ్చి ఆగారు.

చెంగి చేతనున్నా పూలవంక అదేపనిగా చూసిందావిడ తన భర్తను సంబోధిస్తూ" ఏమండీ చూశారా పూలు ఎంత చక్కగా వున్నాయో చేసిన వాళ్ళెంత నేర్పరులు ఎంతటి కుశాగ్రబుద్ధులూ" అంది

చెంగి కళ్ళవెంట రెండానందాశ్రువులు రాల్చింది. చూడండమ్మా అంటూ పూలన్నీ ఆమె చేతికిచ్చింది. ఆమె వాటిని పసందు చేస్తూ వాసన చూసింది మొదల్యారు గారిజేబులన్నీ తడుముకొంటూ వట్టి కాకితపు పూలకెందుకంటూ అలా కొసరి కొసరి చూడ్డం వేగంరా" అంటూ ఆమెచేయి పట్టుకొన్నాడు. ఆమె కొద్దిగా జరిగి పట్టుకొన్నా చేయి విదళించుకొంటూ అదికాదండీ చూశారా ఎంతఅందంగా వున్నాయో సృష్టలో పుట్టిన పూలకీ అందం వుండేనే యేడ్చేనా? అవి తెల్లవారే సరికే వాడి పోతాయి. ఇవ్వో టేబిలు మీద పెట్టుకొంటే ఎన్నాళ్ళయినా వుంటాయి. అలాక్కాదు— యీపూలే ఆపూలనుకోండి. వాటికీ వీటికీ భేదమేం" అంది. ●

మొదల్యారు గారు ఆకాశం వంక చూశారు.

భేదమేముంది తల్లీ మీవి వాసన గల్లాపూలు. మావి వాసన లేని పువ్వులూ. ఇచ్చీ ఇచ్చీయి తల్లి నేనెళ్ళిపోవాలి అంది చెంగమ్మ.